

# అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గురువారం 12 ఫిబ్రవరి 2026 | పేజీలు : 04


# స్టేట్ లెవెల్‌లో అదరగొట్టిన...బడి పంతులు సత్యసాయి క్రికెట్ టీం..!!

- రాష్ట్ర ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో...
  రాష్ట్రస్థాయిలో 26 జిల్లాల నుంచి 26 జట్లతో పోటీలు
- ఫైనల్‌లో అనకాపల్లి జట్టుపై శ్రీసత్యసాయి జిల్లా జట్టు గెలుపు
- రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన జిల్లా జట్టుకు ఘన స్వాగతం
- బౌలింగ్‌లో ప్రతిభ కనబరిచిన...గోరంట్ల మండల వాసి నీలం అశోక్
- ఫైనల్‌లో మెరిసిన ధర్మవరం డివిజన్ రాము, హరీష్, కదిరి డివిజన్ మహమ్మద్‌వలి



రాష్ట్రస్థాయి విజేతగా జిల్లా జట్టు



జిల్లా జట్టుకు స్వాగతం పలుకుతున్న జిల్లా క్రీడాకారులు

**గోరంట్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా 26 జిల్లాల నుండి 26 జట్లు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా శ్రీసత్యసాయి జిల్లా జట్టు ఆడిన ప్రతి నాకౌట్ మ్యాచ్‌లో గెలుస్తూ క్వార్టర్ ఫైనల్‌లో విశాఖపట్టణం జిల్లా జట్టుపై, సెమీఫైనల్‌లో మన్యం పార్వతీపురం జిల్లా జట్టుపై గెలిచి ఫైనల్‌కు చేరింది. మంగళవారం మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ శ్రీసత్యసాయి జిల్లా, అనకాపల్లి జిల్లా జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన అనకాపల్లి జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 125 పరుగులు చేయడం జరిగింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన శ్రీసత్యసాయి జిల్లా జట్టు మూడు వికెట్లు కోల్పోయి 11.2 ఓవర్లలో విజయాన్ని సాధించి రాష్ట్ర విజేతగా నిలిచింది. అనంతరం విజేతలకు రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ట్రోఫీ అందచేశారు. సత్యసాయి జిల్లాకు తిరిగి వచ్చిన జట్టు సభ్యులకు ధర్మవరం మండల విద్యాశాఖ అధికారి గోపాల్‌నాయక్, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా ప్రతినిధి లక్ష్మినారాయణల ఆధ్వర్యంలో ధర్మవరం రైల్వే స్టేషన్‌లో ఘనమైన ఆహ్వానం లభించింది. అక్కడే ప్రతి టీం ప్లేయర్‌ను పుష్పగుచ్ఛంతో ఆహ్వానించి శాలువా, పూలమాలతో సత్కరించారు. పెద్ద మొత్తంలో స్థానిక ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కరతాల ధ్వనుల మధ్య బ్యాండ్ మేళాతో ఊరేగింపు కార్యక్రమాన్ని గాంధీ సర్కిల్ నుండి కాలేజ్ సర్కిల్ వరకు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంత్రి కార్యాలయం ఇన్‌చార్జ్ హరీష్ చేతుల మీదుగా టీం సభ్యులందరినీ సన్మానించారు. ముఖ్యంగా గోరంట్ల మండలం నుండి సత్యసాయి జట్టుకు ఎంపికైన నీలం అశోక్ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ప్రతి మ్యాచ్‌లో కీలకపాత్ర పోషించారు. ఈ టోర్నమెంట్ మొత్తం పొదుపుగా బౌలింగ్ వేస్తూ, అవసరం అనుకున్న ప్రతిసారి ప్రత్యర్థి జట్టు వికెట్లు తీస్తూ తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు. రాష్ట్రస్థాయి విజేతగా నిలిచిన సత్యసాయి జిల్లా క్రికెట్ జట్టులో తలమానికం అయిన నీలం అశోక్‌ను సొంత జట్టు సభ్యులందరూ ప్రశంసించారు. అదేవిధంగా మండల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు పెద్దఎత్తున అభినందనలు తెలియజేశారు. గోరంట్ల మండలం నుండి వడిగేపల్లి ప్రధానోపాధ్యాయులు, గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు శేషాద్రి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. శేషాద్రి మాట్లాడుతూ తన మిత్రుడు, సాటి మండల ఉపాధ్యాయుడు ఈ విధంగా రాష్ట్ర విజేతగా నిలిచిన జట్టులో సభ్యుడైనందుకు, ప్రతి గెలుపులో ప్రధాన భూమిక పోషించినందుకు గోరంట్ల మండల ఉపాధ్యాయులందరికీ గర్వకారణమని, విద్యార్థులు కూడా ఇలాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించి శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మానసిక ఒత్తిడిని జయించాలని, ఓటమిని అంగీకరించే మనోస్థైర్యాన్ని అలవర్చుకోవాలని, భవిష్యత్తులో ఉద్యోగాల్లో కూడా క్రీడా కోటాను వినియోగించుకోవాలని ఆయన తెలియచేశారు.

**ఫైనల్లో మెరిసిన జిల్లా క్రీడాకారులు :**

ఫైనల్ మ్యాచ్‌లో ధర్మవరం డివిజన్‌కు చెందిన రాము 26 బంతుల్లో 40 (నాటౌట్) పరుగులు, కదిరి డివిజన్‌కు చెందిన మహమ్మద్‌వలి 19 బంతుల్లో 37 పరుగులు, ధర్మవరంకు చెందిన హరీష్ 7 బంతుల్లో 16 పరుగులతో రాణించారు.

# లక్షల్లో జీతాలు..విధుల్లో నిర్లక్ష్యం..!

- ❖ సమయపాలన పాటించని కొందరు రెగ్యులర్ లెక్చరర్స్
- ❖ తమ క్లాసులను గెస్ట్ లెక్చరర్స్ తోనే చెప్పిస్తున్న వైనం
- ❖ పర్యవేక్షణను గాలికి వదిలేసిన ప్రిన్సిపాల్
- ❖ ఇది ప్రభుత్వ అనంత ఆర్ట్స్ కళాశాలలోని పరిస్థితి
- ❖ వార్త పరిశీలనలో వెలుగులోకి...

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

*ఎందరో మహానుభావులు చదివిన కళాశాలలో కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డ్యూటీ కి వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేసి బయటికి వెళ్లి సొంత పనులు చేసుకుంటున్నారు. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో కళాశాలకు వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేస్తున్నారు. పైగా తమ క్లాసులు కూడా మీరే చెప్పాలని గెస్ట్ లెక్చరర్స్ కు హుకుం జారీ చేస్తున్నారు. రెగ్యులర్ లెక్చరర్స్ డ్యూటీకి ఏ సమయానికి వస్తున్నారు, తిరిగి ఏ సమయానికి ఇంటికి వెలుతున్నారో అన్నది అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తే బయటపడుతుంది*




ఓ తరగతి గదిలో లెక్చరర్ లేని దృశ్యం

అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో డిగ్రీ, పీజీ లో దాదాపు 4 వేలు మంది విద్యార్థులు చదువుతున్నారు. అక్కడ దాదాపు 90 మందికి పైగా రెగ్యులర్ లెక్చరర్స్, దాదాపు 40 మందికి పైగా గెస్ట్ లెక్చరర్స్ పనిచేస్తున్నారు. కొన్ని సబ్జెక్టులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మరికొన్ని సబ్జెక్టులు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయ ంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని కళాశాల నిర్ణయించింది. ఆ విధంగా లెక్చరర్స్ విధులకు హాజరు కావాల్సి ఉంది. అయితే బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు వార్త రిపోర్టర్ కళాశాలను పరిశీలించడం జరిగింది. అప్పుడు ఒంటిగంటకు డ్యూటీ కి రావాల్సిన లెక్చరర్స్ లో కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ 1:30 గంటలకు వచ్చి ప్రిన్సిపల్ ఛాంబర్ బయట ఉన్న అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేస్తూ కనిపించడం జరిగింది. ఆ తర్వాత పలు తరగతి గదుల వద్దకు వెళ్లగా... అప్పుడు కూడా కొందరు మాత్రమే లెక్చరర్స్ ఉన్నారు. కొన్ని తరగతి గదుల్లో విద్యార్థులు ఉన్నారు. కానీ లెక్చరర్స్ లేరు. అలా మధ్యాహ్నం రెండు గంటల వరకు లెక్చరర్స్ డ్యూటీకి వస్తూనే ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కచ్చితంగా డ్యూటీకి రావాల్సిన లెక్చరర్స్ మధ్యాహ్నం రెండు గంటల వరకు వస్తూనే ఉండటాన్ని చూస్తే విధులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుంది. గెస్ట్ లెక్చరర్స్ తోనే క్లాసులు: కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్స్ లక్షల్లో జీతాలు తీసుకుంటున్నారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం డ్యూటీ కి వచ్చే రెగ్యులర్ లెక్చరర్స్ లో కొందరు లెక్చరర్స్ డ్యూటీకి వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేసి తమ క్లాసులు చెప్పకుండా గెస్ట్ లెక్చరర్స్ తోనే చెప్పిస్తున్నారు. వారు ఆ సమయంలో బయటికి వెళ్తున్నారని, తిరిగి డ్యూటీ ముగిసే సమయానికి కళాశాలకు వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేసి ఇళ్లకు వెళ్లిపోతున్నారని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా బుధవారము ఎకనామిక్స్ లెక్చరర్ కళాశాలకు వచ్చి ఎఫ్ఆర్ఎస్ వేసి వెళ్లిపోయిందని ఆ విభాగం విద్యార్థులు వచ్చి ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా కంప్యూటర్ సైన్స్ విభాగంలో దాదాపు 10 ఏళ్లకు పైగా పని చేస్తున్న ఒక రెగ్యులర్ లెక్చలర్ ఇప్పటివరకు ఒక్క క్లాసు కూడా చెప్పకుండా మొత్తం క్లాసులు గెస్ట్ లెక్చరర్స్ తోనే చెప్పిస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. అదేవిధంగా ఆర్ట్స్, సైన్స్ లోని పెద్ద విభాగంలోని కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ కూడా క్లాసులు చెప్పకుండా గెస్ట్ లెక్చరర్స్ తోనే క్లాసులు చెప్పిస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం రెగ్యులర్ లెక్చరర్స్ సమయపాలన పాటిస్తున్నారా? లేదా? క్లాసులు చెబుతున్నారా ? లేదా? అని పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత కళాశాల ప్రిన్సిపాల్ దే. ప్రిన్సిపల్ పరిరక్షణ సరిగ్గా లేకపోవడంతోనే ఆ కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ తమ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి. అలాంటి కొందరి లెక్చరర్స్ వలన ఎంతో గొప్ప పేరు ఉన్న కళాశాలకు చెడ్డ పేరు వస్తుందని, లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నప్పటికీ దానికి న్యాయం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాంటి లెక్చలర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : ఉన్నత విద్యాశాఖ ఆర్జేడీ జ్ఞానేశ్వర్ అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పనిచేస్తున్న కొందరు రెగ్యులర్ లెక్చరర్స్ సమయపాల పాటించడం లేదని, క్లాసులు చెప్పకుండాగెస్ట్ లెక్చరర్స్ తో క్లాసులు చెప్పిస్తున్నారు అన్న విషయాలు పై విచారణ చేసి చర్యలు తీసుకుంటాము. ప్రతి లెక్చలర్ సమయపాలన పాటించాలి. క్లాసులు కూడా కచ్చితంగా చెప్పాలి.



విధులకు ఆలస్యంగా వచ్చి సంతకాలు చేస్తున్న లెక్చరర్స్

# వైఎస్ఆర్‌సిపి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు గయాజ్‌బాష టిడిపిలో చేరిక

- సేవ చేయాలంటే రాజకీయాలు అవసరం లేదు - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



గయాజ్‌బాషను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

అనంతపురం పార్లమెంటరీ వైఎస్ఆర్‌సిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు గయాజ్‌బాషా (మున్నా) ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. గయాజ్‌బాష కార్యాలయంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి గయాజ్‌బాషకు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గయాజ్‌బాష తాను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు రాజకీయంగా నాకు ఏమీ వద్దు అన్నాడని, అది నాకు నచ్చిందన్నారు. ఎవ్వరూ ఎవ్వరినీ నాయకుడు చేయలేరని, వారు చేస్తున్న పనులే వారిని నాయకునిగా చేస్తుందన్నారు. అందరు తమ ఇళ్లు కుటుంబం బాగుండాలని కోరుతారని, సమాజం గురించి ఆలోచించరన్నారు. గయాజ్ సమాజానికి మేలు చేస్తాడన్నారు. కాలానికి అనుగుణంగా రాయకీయ నాయకుడు మారాలన్నారు. నాకు ఊరు ముఖ్యమని, ఊరు తరువాతే పార్టీ అన్నారు. ఈ నెల 25 తరువాత తాడిపత్రి రూపు రేఖలు మరు స్తానన్నారు. తాడిపత్రిలోని మూడు ప్రాంతాలలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసిన తరువాత ప్రజలకు ఫారిన్‌లో ఉన్న అనుభూతి కలుగుతుందన్నారు. తల్లిదం డ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పాలన్నారు నాయకత్వ లక్షణాలు పెంపొందించాలన్నారు. పోలీసులకు, ఇంజనీరింగ్ చదివేవారికి డ్రైవింగ్ లైసెన్స్ లేవని, ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు ఇబ్బందులు పడతాయన్నారు. వక్ఫ్ బోర్డు అంటే చాలామందికి అర్థం తెలియదని, అది ప్రజల ఆస్తి అన్నారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు, ఆదాయము బహిర్గతం చేయాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని ప్రజలు అలవర్చుకోవాలన్నారు. వక్ఫ్‌బోర్డు సంవత్సరాదాయం 60 నుండి 70 లక్షల ఆదాయం ఉంటుందన్నారు. గాయాజ్‌బాష నిజాయితీగా ఉంటాడన్నారు. గయాజ్‌బాష వల్ల సమాజానికి తప్పనిసరిగా మేలు జరుగుతుందన్నారు. ప్రజల సహకారం లేకపోతే ముందుకు పోలేరని పేర్కొన్నారు. గయాజ్‌బాష మాట్లాడుతూ జె.సి ప్రభాకర్‌రెడ్డి సింహ గర్జన వల్ల తాడిపత్రి అభివృద్ధి రాష్ట్రంలో నెంబర్-1 స్థాయికి చేరిందన్నారు. ఆయన సింహ గర్జన చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అందరు అలర్ట్ అవుతారన్నారు. సేవ్ తాడిపత్రి అంటే చాలా మందికి అర్థం కావడానికి సమయం పట్టిందని, ఆయన నినాదం వల్ల తాడిపత్రి మున్సిపాలిటీ అభివృద్ధి పతంలో దూసుకెళుతోందన్నారు. జె.సి ఫ్యామిలీ అంటేనే అభివృద్ధి అని అందరికీ అర్థమైందన్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, జె.సి పవన్‌కుమార్‌రెడ్డి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని వారి నాయకత్వంలో తాను ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు రేష్మ పర్వీన్, జింకా లక్ష్మీదేవి, రసూల్‌బీ, తస్లీమ్, సుశీలమ్మ, రమాదేవి, వరలక్ష్మి, షేక్షావలి, అబ్దుల్ రహీం, రంగనాథరెడ్డి, విజయ్, పట్టణాధ్యక్షుడు టాటా హాజీబాష, టిడిపి నాయకులు నియాజ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గయాజ్‌బాష

# లోకసభలో తన వాణి వినిపించిన ఎంపీ అంబికా

**అనంతపురం, ఫిబ్రవరి 11, (ప్రభాత వార్త బ్యూరో)**

కేంద్ర బడ్జెట్ 2026-27 పై బుధవారం పార్లమెంట్‌లో ప్రసంగించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రివర్యులను అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, ప్రజా వ్యయాల మధ్య సమతుల్యతతో వికసిత్ భారత్ పునాదులు బలపడుతున్నాయని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఎంపీ అంబికా ప్రసంగం ఇలా ఉంది. అనంతపురం జిల్లాలో తీవ్ర వాతావరణ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ఫ్రూట్ బౌల్‌గా పేరుగాంచిన ఈ ప్రాంతంలో వ్యవసాయం జీవన కేంద్ర బిందువు. నీటి పునరుద్ధరణలో ప్రజల కృషిని ప్రధాని గుర్తించినందుకు కృతజ్ఞతలు. బడ్జెట్‌లో స్థిరమైన వ్యవసాయ దృష్టి అనంతపురం అవసరాలకు అనుగుణం. తక్కువ ఉత్పాదకత 100 జిల్లాల్లో అనంతపురాన్ని చేర్చడాన్ని హర్షించారు. ఇది పంట ఉత్పాదకత పెంచి, కోత తర్వాత నష్టాలు తగ్గించి, వైవిధ్యీకరణ సాధిస్తుంది. భారత్ విస్తార్ ఏఐ వేదిక రైతులకు వాతావరణ ప్రమాదాలు, ఉత్తమ పద్ధతులపై తక్షణ మార్గదర్శకత్వం అందిస్తుంది. వ్యవసాయం మార్కెట్లతో అనుసంధానం అవసరం అని ఆయన చెప్పారు. యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందాలను ప్రశంసించారు. పండ్లు, కూరగాయలు, మసాలాలు, సముద్ర ఉత్పత్తులు, ప్రాసెస్ ఆహారాలకు మెరుగైన మార్కెట్లు లభిస్తాయి. అనంతపురం ఉద్యానవన ఎగుమతి కేంద్రంగా ఎదగగలదు. ఆహార ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాలకు మద్దతు, పాడయ్యే ఉత్పత్తుల రవాణాకు ఉద్యానవన ఎయిర్‌స్ట్రిప్ తక్షణ కార్యాచరణ కోరారు. గుంతకల్లు లోని ఆంధ్ర కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ (1,500+ ఉద్యోగాలు) మూతపడింది. కేంద్రం ప్రభుత్వం మెగా టెక్స్టైల్ పార్కుల అభివృద్ధిపై దృష్టి సాధించడం సమయోచితం; కావున గుంతకల్ స్పిన్నింగ్ మిల్ స్థలంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అభివృద్ధి సాంస్కృతిక పరిరక్షణతో సమానంగా సాగాలి. 15 పురావస్తు ప్రదేశాల అభివృద్ధిని స్వాగతించి, గుత్తి కోటను చేర్చాలని విజ్ఞప్తి. దీని చారిత్రక, పర్యాటక సామర్థ్యంతో ప్రధాన కేంద్రంగా మార్చవచ్చు. ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీ కేటాయింపుల పెంపును స్వావలంబన దిశగా అభినందించారు. శ్రీ సిటీ, హిందూపూర్, కొప్పర్తిలో అవకాశాలు; దిగుమతి ఆధారం తగ్గి, నాణ్య ఉపాధి ఏర్పడుతుంది. తయారీ బలోపేతానికి లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించి, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్ వేగవంతం చేయాలని కోరారూ. గత ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అనుమతులు లేకుండా, కేంద్రాన్ని సంప్రదించకుండా, ఉభయ సభల్లో చర్చించకుండా నిర్వీర్యం చేసింది. పోలవరం ప్రాజెక్టును పట్టించుకోలేదు. ఇప్పుడు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాజెక్టులపై అత్యంత శ్రద్ధ చూపుతూ హంద్రీ నీవా ప్రాజెక్టును 100 రోజుల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కాలువ లైనింగ్, వెడల్పు పూర్తి చేసి నీటి విడుదల చేశారు. అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప జిల్లాల్లో 745 కి.మీ. ప్రయాణం చేసే ప్రాణదాయక నీరు. హంద్రీనీవా ప్రాజెక్టులకు ఇచ్చిన 40 టీఎంసీ ల నీటి సరఫరా ను 60 టీఎంసీలకు పెంచాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ జీవనాడిని యుద్ధప్రాతిపదికపై పూర్తి చేస్తున్నారు. అనంతపురంలో తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి లాజిస్టిక్స్ ఖర్చుల తగ్గింపు కీలకం. అందుకే అనంతపురంలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ అభివృద్ధిని వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇది పోటీ సామర్థ్యాన్ని పెంచి, పెట్టుబడులను ఆకర్షిస్తుంది. కేంద్ర బడ్జెట్‌కు సంపూర్ణ మద్దతు ను ఆయన ప్రకటించారు.




మాట్లాడుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

# తరిమల కోనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు నేతలు









ఎడిసిసి బ్యాంక్ మాజీ అధ్యక్షులు తరిమల కోనారెడ్డి కుటుంబ సభ్యులను పలువురు నేతలు పరామర్శిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, ఫిబ్రవరి 11, (ప్రభాత వార్త బ్యూరో)**

ఏ డి సి సి బ్యాంక్ మాజీ అధ్యక్షులు తరిమెల కోనారెడ్డి సోదరుడు రంగారెడ్డి ఇటీవల చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం పలువురు నేతలు, అభిమానులు శింగనమల మండలము తరిమల గ్రామానికి వచ్చారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, వైసీపీ రాయలసీమ ఇన్చార్జి వేంపల్లి సతీష్ రెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసీపీ నేతలు బి ఎర్రిస్వామి రెడ్డి, ప్రసన్నయపల్లె నల్లపురెడ్డి, గోకుల్ రెడ్డి, లక్ష్యంపల్లె ఓబిరెడ్డి, రామచంద్రారెడ్డి, గార్లదిన్నె రామకృష్ణా రెడ్డి, తదితర నాయకులతో పాటు దివంగత మాజీ దేశ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తనయుడు డాక్టర్ సుధీర్ రెడ్డి, ఇతర ముఖ్యులు హైదరాబాదు ,బెంగళూరు, తదితర ప్రాంతాల నుంచి అక్కడికి వచ్చి రంగారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తరిమల కోనారెడ్డి కుటుంబంతో తోనూ, తరిమెల లోని ఇతర ముఖ్యులతో తమకున్న పరిచయాన్ని, అనుబంధాన్ని అక్కడ పలువురు నాయకులు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో రాజకీయ కురవృద్ధుడు , మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి పలువురు నాయకులతో కొద్ది సేపు ఆప్యాయంగా మాట్లాడి మళ్లీ హైదరాబాద్ కి వెళ్లిపోయారు.

# సమన్వయంతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

- బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఎం.జస్వంత రావు

**అనంతపురం ఫిబ్రవరి11 ప్రభాతవార్త**

నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎం.జస్వంత రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ కమిషనర్ రాజశేఖర్ ఆయనకు బాధ్యతలు అందజేసి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో సమన్వయంగా వ్యహరించి అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నగర ప్రజల మౌళిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అమలు చేస్తున్న ప్లాస్టిక్ నిషేధం, ఇంటింటి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నగర ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తానని కమిషనర్ ధీమా వ్యక్తం చేశారు.



కమిషనర్ ఎం.జస్వంత రావు


**కమిషనర్‌కు ఘన స్వాగతం పలికిన అధికారులు**

**రాష్ట్ర మంత్రులు, డైరెక్టర్లను కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మాపర్వీన్**

**నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు... ఉపాధ్యాయుడా... మజాకా..**

**ఆట ఆగలే..అధికారులు మారలే..!**

4 >>

02ATP27_02ATP27.qxd 11-02-2026 PM 10:29 Page 1



## పోక్సోను పాఠ్యాంశాల్లో చేర్చండి

### హిందూపురం నుండి అమరావతికి సైకిల్ యాత్ర

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మంజునాథ్

విద్యార్థుల పాఠ్యాంశాల పుస్తకాలలో పోక్సో యాక్ట్పై అవగాహన కల్పించే విధంగా ఫోక్సో చట్టాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని హిందూపురంకు చెందిన డాన్స్ మాస్టర్ మంజునాథ్ కోరారు. బుధవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ లేపాక్షి లోని నంది విగ్రహం అతి పురాతనమైనదని రాయిని శిల్పిగా చెక్కిన అనంతరం దాని లైఫ్ టైం 300 సంవత్సరాలు మాత్రమేనని కావున లేపాక్షి నందికి రక్షణగా బుల్లెట్ ప్రూఫ్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా భారతదేశంలో ఎక్కువ శాతం పోక్సో యాక్ట్ గురించి అవగాహన లేక బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని దీనిని నియంత్రించేందుకు విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పాఠ్యాంశాలలో పోక్సో యాక్ట్ గురించి అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నృత్య విద్యలో తనకు డాక్టరేట్ వచ్చిందని దీనిని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల చేతుల మీదుగా తీసుకోవాలని దీనికోసం హిందూపురం నుండి త్వరలో అమరావతికి సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

### మద్యం తాగించి గొంతు కోసి హత్య



మీడియాతో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హిందూపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నింకంపల్లిలో ఇటీవల జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సిఐ కరీం తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని న్యూ హస్నాబాద్ కు చెందిన షేక్ బాషా కుమారుడు సాహెబ్ (28) మద్యం మత్తులో నా తల్లిని దుర్భాషలాడాడని ఎలాగైనా హత మార్చాలని హస్నాబాద్ కి చెందిన ఉమర్ ఫరూఖ్ కొడుకు మహమ్మద్ ముల్లా ఖాన్ (20) నిర్ణయించాడు. పథకం ప్రకారం ఈనెల 2వ తేదీ అర్ధరాత్రి దాటాక నింకంపల్లి వద్ద ఉన్న కైలాసం స్మశానవాటిక సమీపంలోని సత్రాల వద్దకు పిలుచుకుని వెళ్ళాడు. ఒక స్నేహితుడిని (మైనర్) కూడా వెంట తీసుకుని వెళ్ళాడు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో మద్యం మత్తులో సుహెబ్ నిద్రపోగా తన వెంట తెచ్చుకున్న కత్తితో సుహెబ్ గొంతులో ముల్లా ఖాన్ బలంగా పొడవడంతో బయటకు వచ్చింది. బాధితుడు పెనుగులాడుతూ గట్టిగా అరిచేందుకు ప్రయత్నించగా.. కత్తిని బయటకు తీసి మరల గొంతు కోసి చంపి వేసినట్లు సీఐ తెలిపారు. చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత వెంటనే ద్విచక్ర వాహనంలో పట్టణానికి వచ్చి బాటిల్లో పెట్రోల్ పోయించుకున్నారు. తిరిగి ఘటనాస్థలికి వెళ్లి సమాధుల వద్ద పడి ఉన్న పాత బట్టలను తీసుకుని శవానికి చుట్టి స్నేహితుని సాయంతో మోసుకుని వెళ్లి పాడు పడ్డ బావిలో పడవేశారు. ఆ తర్వాత పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఈ సంఘటనలో బుధవారం ముద్దాయిని అరెస్ట్ చేసి, హత్య కు ఉపయోగించిన కత్తిని, ద్విచక్రవాహనాన్ని, స్వాదిన పరుచుకొని, ముద్దాయిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## పశు సంపదను పెంచడమే ప్రధాన లక్ష్యం...

### జిల్లా జాయింట్ డైరెక్టర్



సిబ్బందికి సూచనలు ఇస్తున్న జెడి

రాయదుర్గం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా పశుసంపద పెంచడమే ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ డైరెక్టర్ (ఏ హెచ్ ) ప్రేమ్చంద్ సిబ్బందికి సూచించారు బుధవారం స్థానిక పశువైద్యశాలలో నియోజకవర్గంలోని పశువైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పాల ఉత్పత్తిని పెంచాలంటే ప్రభుత్వము ఉచితంగా అందిస్తున్న లింగ నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు వేసవికాలంలో గడ్డి కొడుతున్న అధిగమించేందుకు రవి సీజన్లో 70 టన్నుల విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పశువులకు ఇచ్చే వివిధ రకాల వ్యాక్సిన్ లను అంబులెన్స్ ద్వారా పరీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వము అనేక రకాలుగా బస్సు పెంపకం దారులకు రైతులతో పాటు రాయితీలతో గడ్డి పెంపకం గోకులం షెడ్లు పసుపు కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు రాబోయే రోజుల్లో దూడల ప్రదర్శన ప్రతి ఏరియా వెటర్నీ ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమావేశంలో డాక్టరు ఉమామహేశ్వర్ రెడ్డి కె నాగేశ్వర్ రెడ్డి స్థానిక పసి వైద్యాధికారులు అమిరేషప్ప నవీన్ కుమార్ శిరీష గోపాల్ మిత్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## పూత దశలో మామిడి చెట్లపై రైతులకు అవగాహన

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టికల్చర్ అధికారి

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని తీటకల్లు గ్రామం నందు మామిడి తోటలను కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణ తేజ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు సూచనలు అందించారు. మరియు ప్రస్తుతం మామిడి మామిడి పంటను రక్షించుకోవడానికి మామిడి ఫ్రూట్ కవర్స్ వలన లాభాలను కూడా వివరిస్తూ ఉద్యాన శాఖ 50 రాయితీ అందిస్తున్నదని రైతులకు తెలియజేశారు. మామిడి ఫ్రూట్ కవర్లు వాడడం వలన రైతుకు మామిడిపండ్ల ఉత్పత్తిలో నాణ్యమైన అధిక దిగుబడిన ఇచ్చే రక్షణ కవచమని ఇది వాడడం వలన మంగు మచ్చలు, తేనె మంచు పురుగు మొదలగు వాటిని నియంత్రించి నాణ్యమైన పండ్ల దిగుబడికి తోడ్పడుతుంది. పిందె దశలో అనగా నిమ్మకాయ నిమ్మకాయ కోడిగుడ్డు పరిమాణంలో ఉన్నపుడు మంచి పిందెలను సంచిలో పెట్టి మూడు సెంటీమీటర్ల పైన తొడిమకు సంచికి ఉండే తీగను గాలి చొరపడకుండా కట్టాలి. ఇలా వాడడం వలన అధిక సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడమే కాకుండా వడగండ్ల వాన నుండి కాపాడుతుంది కాయ కుండే సహజ లక్షణాలను పెంచుతుంది తొడిమ దృఢ గాతయారై కాయ పరిమాణాన్ని పెంచుతూ దాని యొక్క సహజరంగును కూడా పెంచుతుంది తక్కువ కాలంలోనే పెరుగుదల సామర్థ్యాన్ని పెంచి అధిక దిగుబడి ఇస్తుంది.ఎక్కువ రోజులు పండు పాడవకుండా నిల్వ ఉంటుంద ని తెలియజేశారు. ఈ అవకాశాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మరియు యస్ సి యస్టి ఇతర రైతులు కొత్త తోటలు ఉద్యాన పథకాల సమ్మదించి రాయితీ లను పొందాలంటే ఈ పంట నమోదు తప్పని సారి తెలియజేశారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్

పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి అంగన్వాడీ కేంద్రాన్ని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ప్రీ స్కూల్కు హాజరైన 8 మంది పిల్లలను పరిశీలించారు. పిల్లలతో కొంతసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పిల్లల బరువు ,ఎత్తు కొలతలను పరిశీలించి, వయస్సుకు తగ్గ ఎత్తు లేని పిల్లల కోసం ఎత్తు పెరుగుదలకు అవసరమైన కార్యాచరణలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. పోషణ ట్రాకర్ యాప్లో పిల్లల గ్రోత్ చార్ట్ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ప్రీస్కూల్ మెనూ ,ఉడికించిన గుడ్డు నాణ్యతను పరిశీలించారు. గుడ్ల రంగు, పరిమాణాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పిల్లలను అడిగి అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాలను సమీక్షించి, జిల్లా కలెక్టర్ పిల్లలతో కలిసి ప్రీస్కూల్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు కేంద్రంలోని త్రాగునీటి సరఫరా ,మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించి, వాటిని పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు.

## డిజిటల్ లీటరసి పట్ల అందరికి అవగాహన అవసరం

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న సివిల్ జడ్జి రాజశేఖర్.

ఉమ్మడి జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ , జిల్లా జడ్జి రాజశేఖర్. ముఖ్యఅతిథిగా శ్రీ విజ్ఞాన్ నర్సింగ్ అకాడమీ కళాశాల లో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ మనోరంజని అధ్యక్షతన చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మిషన్ వాత్సల్య సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉమ్మడి జిల్లా న్యాయ సేవధికార సంస్థ సెక్రటరీ , సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ ప్రసంగిస్తూ ప్రస్తుతం యువత ఎక్కువ సమయం ఇంటర్నెట్ కోసం కేటాయిస్తున్నారనీ యువతనే అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలనీ. యువత ఇంటర్నెట్ ఆకర్షణకి గురి కావడం ఎక్కువ ఉందనీ భారతదేశంలో ఎక్కువ మందికి అవగాహన లేకుండా అంతర్జాలాన్ని ఉపయోగిస్తున్నారు. డిజిటల్ లీటరసి గురించి అవగాహనా కలిగి ఉండటం, బలమైన పాస్ వర్డ్స్ పెట్టుకోవడం,మన విషయాలు అన్ని గోప్యంగా ఉంచుకోవాలనీ అంతర్జాలంలో ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగిన వ్యక్తులుగా మాసలుకుంటే మంచి సమాజాన్ని చూడటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటర్నెట్ నందు విద్యార్థులు ఎక్కువగా ఎదుర్కొనే ప్రమాదాలు గురించి పిల్లలు, యువత ఆన్లైన్లో సురక్షితంగా ఉండే విధంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో జాగ్రత్తలు, సైబర్ నేరాల నుంచి రక్షణ, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని వివరించారు.ఆన్లైన్ మోసాలు, సైబర్ బుల్లీయింగ్, అజ్ఞాత వ్యక్తులతో చాటింగ్ ప్రమాదాలపై వివరించారు. ఆన్లైన్ నందు ఎవరైనా ఇబ్బందులకు గురైతే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అంతర్జాలంలోకి ఏదైనా సమాచారం పంపే ముందు ఒక్కసారి అలోచించి నిర్ణయం తీసుకోండి.మన నిత్య అవసరాలతో పాటు ఇంటర్నెట్ కూడా ఒకటి.కొత్తది నేర్చుకునే క్రమములో కొత్తది వెతికడానికి ప్రయత్నం చేస్తూ ఉంటాం. అంతర్జాలములో విజ్ఞత కోల్పోకుండా ఎవరైతే విజ్ఞతగా ఉంటారో వారు జాగ్రత్తగా ఉంటారనీ. ప్రస్తుత వ్యవస్థలలో అంతర్జాలం కూడా ముఖ్యమైనదనీ, ఇలాంటప్పుడు కలిసితమైన అంతర్జాలం ఉపయోగిస్తే మనం కూడా కలిసితమై భవిష్యత్ కోల్పోవలసి ఉంటుందనీ, న్యాయపరమైన సమస్యలు ఉంటే వారికి సత్వార న్యాయం చేయడానికి జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఉందనీ, ఎవరికైన న్యాయ సేవలు కావలసి ఉంటే జిల్లా న్యాయ సేవధికారిని సంప్రదించి ఉచిత న్యాయవాదిని పొందవచ్చు నని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లలకు వివాహాలు జరిగినట్లయితే వెంటనే సంబంధిత శాఖలకు తెలియజేయాలని తెలిపారు.అంతకు ముందు విద్యార్థులతో సురక్షిత ఇంటర్నెట్ వాడటం గురించి ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కొండప్ప, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, జిల్లా న్యాయ సేవా సంస్థ సిబ్బంది ఫిరోజ్ ఖాన్, ప్రభాకర్, డిసిపియు సిబ్బంది వనజాక్షి సోషల్ వర్కర్, శిశుగృహ మేనజర్ సునీత, కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

పుట్టపర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని, పారదర్శకత, బాధ్యతాయుత విధానం పాటించాలని, ప్రజల ఫిర్యాదులను సమయానికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో అమలవుతున్న కీలక ప్రభుత్వ పథకాలు, పరిపాలనా అంశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం 11:30 గంటలకు వెబ్ఎక్స్ ద్వారా అన్ని జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు, సీడీపీఓలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో అన్క్లెయిమ్డ్ డిపాజిట్లు, ప్రతికూల వార్తలు, ప్రజా సానుకూల అభిప్రాయం, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, పీఎంఎఫ్ఎంఈ, హౌసింగ్, పీఎం సూర్యఘర్, స్వర్ణ పంచాయతీ (డీసీబీ నాన్ట్యాక్స్ డీసీబీ), స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర , అంగన్వాడీ కేంద్రాల్లో త్రాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాలు, సీఎస్సీలు, ఐహెచ్హెచ్ఎల్, ఓపెన్ స్కూల్ (10వ తరగతి) నమోదు, అక్షర ఆంధ్ర, యూఎఫ్ఎస్, ఈపిటీఎస్ అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.సేవల అందజేత మెరుగుదల, పారిశుద్ధ్య కార్యక్రమాల బలోపేతం, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, గృహ నిర్మాణం మరియు మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధికారులు తమ తమ పరిధిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలను తక్షణమే పరిష్కరించి, నియమిత కాల వ్యవధిలో జిల్లా పరిపాలనకు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖల మధ్య సమన్వయం పెంపొందించి ప్రజాసంతృప్తిని మెరుగుపరచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, సంబంధిత జిల్లా రేవెన్యు అధికారి , మండల తహశీల్దార్లు, ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ సెమిస్టర్ ఫీజు 25 తేదీ లోపు చెల్లించాలి..

కొత్తచెరువు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త.

డి ఎల్ ఈ డి (డైట్) ఒకటవ (బ్యాచ్ 2023 25 2024 2026 ) సెమిస్టర్ పరీక్ష రుసుమును సంబంధిత ప్రిన్సిపాల్ కి చెల్లించాలని డిఇఒ జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు దరఖాస్తులు ఆన్లైన్లో అప్లోడ్ చేయడానికి ఈనెల 11వ తేదీ నుంచి వెబ్ లింక్ అందుబాటులో ఉంది. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించడానికి 19వ తేదీ నుంచి 25వ తేదీ లోపు చెల్లించాలని అభ్యర్థులకు సూచించారు.

## శివరాత్రి ఉత్సవాలకు కలెక్టర్, ఎస్పిలకు ఆహ్వానం

లేపాక్షి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



కలెక్టర్కు ఆహ్వానం పత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్ రామానందన్

లేపాక్షి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో ఈనెల 14న నుండి ప్రారంభం అవుతున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రికలను బుధవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్, ఆలయ ఈఓ నరసింహమూర్తి, అర్చకులు శ్రీనివాస్ కుమార్ లు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పి సతీష్ కుమార్లకు అందచేసి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. గతంలో కంటే శివరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహిస్తామన్నారు. కుటుంబ సమేతంగా ఉత్సవాలకు హాజరు కావాలని వారిని ఆహ్వానించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ తప్పక శివరాత్రి బ్రహ్మోత్సవాలకు వస్తామని తెలిపారు. అదేవిధంగా ఎస్పి కూడా ఉత్సవాల్లో ఒకరోజు తప్పక వస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా లేపాక్షి బ్రహ్మోత్సవాలకు విచ్చేస్తున్న పర్యాటకులకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే కార్యాలయంలో పిఏ బాలాజీకి మహారాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసి ఉత్సవాలకు తప్పక హాజరు కావాలని ఆహ్వానించారు. అలాగే నియోజకవర్గంలోని పలువురికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలు అందజేసి హాజరుకావాలని తెలియచేశారు.



ఎస్పికి ఆహ్వానం పత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్ రామానందన్

## కొండూరులో అభివృద్ధి పనులకు భూమి పూజ



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొండూరు గ్రామంలో బుధవారం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పిఏ బాలాజీ, మండల కన్వీనర్ అభిలాష్, రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, తదితరులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కొండూరు పంచాయతీ పరిధిలో 45 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టారు. కొండూరులో 7లక్షలవ్యయంతో సిసిరోడ్డు నిర్మాణాలను చేపట్టారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులతో పనులను ప్రారంభించినట్టు వారు తెలిపారు. కొండూరు పంచాయతీ పరిధిలో తిమ్మగానపల్లి, వడ్డీపల్లి, కొండూరు గ్రామాల్లో 45 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సిద్ధార్థ, మాజీ సర్పంచు శివప్ప, టిడిపి నాయకుడు నాగప్ప, డీలర్ నంజడప్ప, ఎల్.సిద్దలింగప్ప, ప్రభాకర్రెడ్డి, నాగభూషణ్రెడ్డి, ప్రసాద్, గోపాల్, మారుతిప్రసాద్, లేపాక్షి గోవింద, తిమ్మగానపల్లి వెంకటేష్, నరసప్ప, నరసింహులు, బాలు, రమేష్, దేవిడ్, కొండూరు ప్రజలు పాల్గొన్నారు.

## కనబడకుండా పోయిన బాలుడి ఆచూకీ తెలిస్తే సమాచారం అందించండి

### -ఉరవకొండ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది



కనబడకుండా పోయిన బాలుడు విజయ్ (ఫైల్ఫోటో)

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కదిరి పట్టణానికి చెందిన విజయ్ అనే బాలుడు కనబడటంలేదని అతని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే తమకు సమాచారం అందించాలని ఉరవకొండ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ బి.మహానంది కోరారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ విజయ్ తల్లిదండ్రులు ఇరువురూ అతని చిన్నతనంలోనే చనిపోయారని అతన్ని కుమార్ అనే వ్యక్తి పెంచుకుంటున్నాడన్నారు. విజయ్ ఈనెల 10వ తేదీన ఉరవకొండ బస్టాండ్లో కనబడ్డాడని తెలుస్తోందన్నారు. ఎవరికైనా బాలుడు కనిపిస్తే స్టేషన్కు పిలుచుకొని రావడమో లేక మొబైల్ నంబర్ 94901 08514కు సమాచారం అందించాలని కోరారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

బెలుగుప్ప ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

చిన్నతనంలోనే మహిళలకు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవిపేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని కాలువపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఆధ్వర్యంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, సుభాన్, హెచ్ఎం ఓబులేసు పాల్గొని బాల్య వివాహ ముక్తాభారత్ 100 రోజుల కార్యక్రమం నిర్వహించారు, అనంతరం అధికారులు మాట్లాడుతూ చిన్న వయసులోనే చిన్నారులకు బాల్య వివాహాలు చేస్తే, అనారోగ్య సమస్యలు వస్తాయని, పుట్టిన పిల్లలు అనారోగ్యంగా పుడతారని వాటి వల్ల జరిగే అనర్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళలకు 18 నుండి 21 సం"తర్వాత మహిళలకు వివాహాలు చేయాలని, అలాగే బాల్య వివాహాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేశారు. ఎవరైనా 18 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వివాహం చేస్తే వారి తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డిఓ

బుక్కపట్నం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త



సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో సువర్ణ

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని పుట్టపర్తి ఆర్ డి ఓ పి సువర్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ను, రిజిస్టర్ మ్యారేజ్, సీనియర్ సిటిజన్ గిఫ్ట్ డీ డ్, ఈ.సి మంజూరు, సబ్ రిజిస్టర్ సేవలు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ వెంట తహ శీ ల్దారు నరసింహులు,వి ఆర్ ఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానశాఖ కార్యాలయం నిర్వహణలో నిర్లక్ష్యం..!

### -తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగిందేమోనని పోలీసులు పరుగులు

### -తలుపులకున్న గడియలను మరమ్మతులు చేసుకోవడంతో భద్రత కరువు

### -కార్యాలయం సందర్శించి ఉద్యానశాఖ అధికారిణికు సూచనలిచ్చిన ఎంపీడీవో

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త





ఉదయం 7 గంటల సమయంలో ఉద్యానశాఖ కార్యాలయం తలుపులు తెరిచి ఉన్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కలగల ఉద్యానశాఖ కార్యాలయం నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. బుధవారం తెల్లవారుజామునే కార్యాలయం తలుపులు తెరిచి ఉండటంతో కార్యాలయంలో చోరీ జరిగిందేమోనని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు సిబ్బంది కార్యాలయం చేరుకొని గమనించగా అక్కడ చోరీ జరిగిన ఆనవాళ్ళు కనబడలేదు. కార్యాలయం తలుపులకున్న గడియలు సరిగ్గాలేక తలపులు తెరుచుకున్నట్లు గుర్తించారు. విషయం తెలియగానే ఎంపీడీవో రవిప్రసాద్ కార్యాలయం సందర్శించి హార్టికల్చర్ అధికారి యామిని అదే కార్యాలయంలో ఒక వైపు నిర్వహిస్తున్న రైతు సేవా కేంద్రం ఎంపీఈవోతో ఏవైనా రికార్డులు, వస్తువులు చోరీకు గురయ్యాయా అని ఆరాతీశారు. కార్యాలయంలో ఆర్ఎస్కేకు సంబంధించిన విలువైన ఎల్ఈటీ టీవీ, ఇతర పరికరాలు ఉన్నాయని కనీసం కార్యాలయం తలపులను మరమ్మత్తులు చేయించుకోకపోతే ఎలాఅని ప్రశ్నించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించుకోవాలని ఇంత పెద్ద కార్యాలయంను ఇలా వదిలేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హెచ్వోకు సూచించారు.



హార్టికల్చర్ అధికారి యామినితో మాట్లాడుతున్న ఎంపీడీవో రవిప్రసాద్, ఎంపీఈవోను విచారిస్తున్న పోలీసులు

## చోరీలకు పాల్పడుతూ బంగారు నగలు దొంగలించే దొంగలముఠాలోని 9 మంది అరెస్ట్

### - రూ.50 లక్షల40వేలు విలువచేసే40తులాల బంగారు నగలు,ఒక బైకు స్వాధీనం - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,డీఎస్పీ నర్సింగప్ప



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

పెనుకొండ ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త)

తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతూ బంగారం దొంగలించే 9 మంది దొంగలను అరెస్ట్ చేసి రూ.50లక్షల40వేలు విలువచేసే 40 తులాల బంగారం,ఒక పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వివరాలను వెల్లడించారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పెనుకొండ డి.ఎస్.పి నర్సింగప్పతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వెల్లడించిన వివరాలు తాళాలు వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతూ బంగారం దొంగలించే 9మంది ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి దాదాపు రూ.50 లక్షల40వేలు విలువచేసే 40 తులాల బంగారు సొమ్ములను రికవరి చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన అందించిన వివరాలు మేరకు హిందూపురం పట్టణం ముక్కిడి పేటకు చెందిన నూర్ ముజా మిల్ అనే వ్యక్తి నుండి 130 గ్రాముల బంగారు,ఒక పల్సర్ మోటార్ బైక్ ను స్వాధీనం చేసుకున్నమని, ముద్దాయిని గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ముద్దాయి నూర్ ముజామిల్ ను అనుమానంతో పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా ముద్దాయి చేసిన దొంగతనాలు బయటపడ్డాయన్నారు. మడకశిర పరిధిలోని మరో కేసుల్లో వివిధ మండలాలలో జరిగిన దొంగతనాల కేసులలోని 8 మందిని అరెస్ట్ చేసి ముద్దాయిల నుండి 27 తులాల బంగారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అరెస్ట్ అయిన ముద్దాయిల వివరాలు.అరుణ్ కుమార్ , నరేష్, లక్ష్మిదేవమ్మ, గంగమ్మ వెంకటరమణ,నిర్మల లను గుడిబండ మండలం జంబుల బండ కోట కొత్తూరు క్రాస్ వద్ద అరెస్టు చేసి వారినుండి మోటార్ బైక్,ఇనుపరాడ్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఇదే కేసులో మరో వ్యక్తి ఆంజనేయులు పరారిలో ఉన్నాడని అతనిని కూడ త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.ముద్దాయిలు మడకశిర,సోమందేపల్లి, కియా పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేశారన్నారు.డీఎస్పీ నర్సింగప్ప పర్యవేక్షణలో సీఐ లు రాఘవన్,శేఖర్, సీఐ రాజ్ కుమార్,ఎస్సైలు వెంకటేశ్వర్లు,కుల్లాయప్ప, వలి భాష,శోభారాణి,గౌతమి తదితర పోలీస్ సిబ్బందినీ ఎస్పీ. సతీష్ కుమార్ అభినందించారు.

## ఉపాధి పనుల్లో రూ 1,80,000 రికవరీ



మాట్లాడుతున్న డ్వామా పిడి విజయ ప్రసాద్.

కనగానపల్లి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బుధవారం మండలంలో గత 2024 సం.ఏప్రిల్ 2025సం. మార్చి వరకు జరిగిన దాదాపు రూ.20 కోట్లు ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి పనుల్లో మామిడి మొక్కలు చనిపోయిన బిల్లు చేశారని అలాగే మస్టర్లో సంతకాలు లేకుండానే పేమెంట్లు చేశారని కొన్ని ఇంకుడు గుంతల పనుల్లో చెక్ మెజర్మెంట్ లేకుండా బిల్లులు చేశారని సామాజిక తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జరిగిన పనుల్లో తేడాలు ఉండడంతో 1, 80,000 వేల రూపాయలు రికవరీకి ఒక లక్ష రూపాయలు పెనాల్టీ కి డ్వామా పిడి విజయ ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అంబుడ్స్ మెన్ శివారెడ్డి, ధర్మవరం ఏపిడి వెంకటాచలపతి, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీపీ భాగ్యమ్మ, ఎస్ఆర్పి విజయభాస్కర్ నాయుడు, డిఆర్పిలు శ్రీనివాసులు, ప్రసన్నకుమార్ రెడ్డిలు, ఉపాధి టి ఏ లు, ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

03ATP11_03ATP11.qxd 11-02-2026 PM 11:32 Page 1



## 15వ తేదీ మహా శివరాత్రి వేడుకలు



మహాశివరాత్రి వేడుకలకు సంబంధించి కరపత్రములను విడుదల చేస్తున్న గొంగడి రామప్ప, ఉడిపి అనంత పద్మనాభ తదితరులు.

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 11, (ప్రభాతవార్త )

అనంతపురం నగరంలో ఉన్న మూడవ రోడ్డు నందు గల గొంగడి రామప్ప కళ్యాణ మండపము నందు ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం రోజు మహా శివరాత్రి వేడుకలు ఘనంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ అనంత శివారాధన సమితి అధ్యక్షులు గొంగడి రామప్ప, ప్రధాన కార్యదర్శి ఉడిపి అనంత పద్మనాభ తెలియజేశారు. బుధవారం రోజు ఉదయం మహా శివరాత్రి వేడుకలకు సంబంధించిన కరపత్రములను గొంగడి రామప్ప కళ్యాణ మండపము నందు లాంఛనంగా విడుదల చేశారు. ఆదివారం రోజు ఉదయం 6 గంటల నుండి సోమవారం రోజు ఉదయం 6 గంటల వరకు వివిధ పూజా కార్యక్రమములు, అభిషేకములు, శివపార్వతులకు కళ్యాణము, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ అనంత శివారాధన సమితి కార్యవర్గ ప్రతినిధులు గొంగడి బుగ్గేష్, జీఎన్ఎస్ శ్రీనివాసులు, ఎన్ భగవాన్ సునీల్, బిఎస్ మురళి, హట్టి కేదార్నాథ్, మిద్దె చెన్నారెడ్డి, కె వి ఎస్ చలపతి రెడ్డి, ఎల్ఐసి కే చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిడిపి తోనే విద్యాభివృద్ధి సాధ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, బకాయిలు 1200 కోట్ల రూపాయలు విడుదల చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలుగు యువత టిఎన్ఎస్ఎఫ్ నేతలు పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేసిన సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో ఒక విద్యార్థి కూడా ఫీజు బకాయిలు ఇవ్వలేదన్నారు. విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థలు టీసీలు, మార్క్ మెమోలు ఇవ్వకుండా ఉన్నత విద్య చదవడానికి ఇబ్బంది గురి చేశారని తెలిపారు, విద్యార్థులు ఉన్నత విద్య అభ్యర్థించాలని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి 4 సార్లు వాయిదా పద్ధతిలో ఫీజు బకాయిలు విడుదల చేశారని గుర్తు చేశారు. ఫీజు బకాయిలు విడుదల చేసిన మంత్రి నారా లోకేష్ విద్యార్థి నేతలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు, ఏది ఏమైనా విద్యాభివృద్ధి చెందాలంటే అది టీడీపీ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అమర్ యాదవ్ ,తెలుగు యువత సరిపుటి శ్రీకాంత్,ఓబుల్ రెడ్డి, వరుణ్, లోకేష్, మురళి, తేజ, యోగి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి ప్రమాదం



గణేష్‌ను అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం.

గార్లదిన్నె, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:

గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట గుద్దలపల్లి సమీపం లోని జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు శింగనమల మండలం,కల్లుమడి గ్రామాని కి చెందిన పాపారావు కుమారుడు గణేష్ పని నిమిత్తం అనంతపురంకు వెళ్లి తిరుగు ప్రయాణంలో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోయింది.ఈ ప్రమాదంలో గణేష్‌కు తలకు తీవ్ర గాయాలుకాగా, అధిక రక్తస్రావం జరిగింది. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది ప్రాథమి క చికిత్స అందించి గాయపడిన గణేష్‌ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు.ప్రస్తుతంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నగరంలోని ఎస్.ఎస్.బి.ఎన్. డిగ్రీ కళాశాలలో ఆంగ్ల మరియు సంస్కృత విభాగాధిపతులు ఎస్.ఏ. హలీం అజ్మీ, కే. పుణ్యవతి ఆధ్వర్యంలో ఓరియెంట్ ఆప్టికల్ మరియు స్టార్ ఆప్టికల్స్ ప్రెసిడెంట్ అమ్జద్ భాష సౌజన్యంతో నిర్వహించిన రెండు రోజుల ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. సరిత ,కళాశాల అధ్యక్షుడు పి.వి. రమణా రెడ్డి , ఎస్.ఎస్.బి.ఎన్. పాలకవర్గ సభ్యులు డాక్టర్ ఎం. రవీంద్ర మరియు ఏ. ఎరిస్వామి పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపక చైర్మన్లు, విద్యార్థులు, విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెన్షన్ రూల్స్ 2026 పై రిజిస్టర్డ్ సంఘాల అభిప్రాయాలు తీసుకోవాలి

అనంతపురం న్యూటౌన్ ,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల పెన్షన్ విధానం లో కీలక మార్పులు తీసుకొస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "నూతన పెన్షన్ రూల్స్ 2026" ముసాయిదా పై అభిప్రాయం తెలియచేయడానికి రిజిస్టర్డ్ సంఘాలకు కూడా అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి నాగమునెయ్య బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. నూతన పెన్షన్ రూల్స్ ముసాయిదా లో కొన్ని అంశాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులలో ఆందోళన కలిగిస్తున్నాయి అని అన్నారు. 33 సంవత్సరాల గరిష్ట అర్హత సేవ అనే పరిమితి విధించడం వల్ల ఉద్యోగి 33 ఏళ్లకు మించి ఎంతకాలం పని చేసినా అదనపు సేవకు పెన్షన్ లో ఎటువంటి అదనపు లాభం ఉండదు అన్నారు. 33 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన వెంటనే తప్పనిసరిగా పదవీవిరమణ కావాల్సిన అవసరం లేదని ఒకవైపు చెప్తూ ప్రజా ప్రయోజనం పేరిట ఉద్యోగిని పదవీ విరమణ చేయించేలా నియామక అధికారికి విశేష అధికారాలు కట్టబెట్టడం అనేక వివాదాలకు దారితేసేలా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతూ జీతం నష్టం సెలవు పై వెళ్లిన ఉద్యోగులు తమ పెన్షన్ అర్హతను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం మేరకు రిజిస్టర్డ్ ఉద్యోగ సంఘాలను కూడా చర్చలకు పిలిస్తే ఉద్యోగులకు మరింత మేలు జరగడానికి అవకాశం ఉంటుందని అన్నారు.

## ఘంటసాలకు నివాళులు



ఘంటసాల చిత్ర పటానికి నివాళు లర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త ఘంటసాల మాస్టారి వర్ధంతి సందర్భంగా బుధవారం నగరంలోని రెండవ రోడ్డు లోని మహతి లలిత సంగీత పాఠశాల లో పాఠశాల అధినేత కె.వి. మహీధర్ ఆధ్వర్యంలో ఘంటసాల గారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భ ంగా సభ్య గాయ కులందరూ ఘంటసాల గారు పాడిన నీలి మేఘాలలో, ఏమో ఏమో ఇది, నీ చరణ కమలాల, నన్ను దోచుకుందువటే, ఈ జీవన తరంగా లలో, నన్ను ఎవరో తాకిరి,చెలికాడు నిన్నే పిలువ మొదలగు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో అధినేత మహీధర్, యం.పి. శ్రీనివాసులు, వేంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, శ్రీనివాస్, మాధవి, రాధ, నిర్మల, లలిత పాల్గొన్నారు

## బీసీ రెసిడెన్షియల్స్ స్కూల్స్ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

202627 విద్యా సంవత్సరమునకు గాను జూనియర్ ఇంటర్మీడియట్, 5వ తరగతి మరియు బ్యాక్ లాగ్ 6,7,8 తరగతుల అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ అస్రత్ వలి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలల లో 5 వ తరగతికి, 6 నుండి 8వ తరగతులలో మిగిలి ఉన్న ఖాళీలు మరియు జూనియర్ ఇంటర్మీడియట్ కు ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి దరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఆన్లైన్ లో ఫిబ్రవరి 4 నుండి మార్చి 4 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు నన్నారు. ఐదవ తరగతి విద్యార్థులకు మార్చి 12న ఉదయం , 6 నుండి 8వ తరగతులలో మిగిలి పోయిన సీట్లకు మార్చి 19న మధ్యాహ్నం , అలాగే అదే రోజు జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉదయం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.

పూర్తి వివరాల కోసం సంబంధిత వెబ్సైట్ లో చూసుకో వచ్చునన్నారు. అలాగే వివరాలకు కన్వీనర్ ఫోన్ నెంబర్: 8125840147 కు సంప్రదించాలని కోరారు.

## రేపు కలెక్టరేట్ వద్ద ధర్నా



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నగరంలోని ఎస్ టి యు జిల్లా కార్యాలయము లో బుధవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి సమావేశం లో ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వం మేనిఫెస్టో సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యయ ధోరణి నిరసిస్తూ రాష్ట్ర సంఘము ఇచ్చిన దశల వారీ ఉద్యమం లో భాగంగా ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నానిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు నాడు ఇచ్చిన ఎన్నికల హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు మెరుగైన పి ఆర్ సి ఇస్తామని నమ్మబలికి రెండున్నర సంవత్సరాలు పి ఆర్ సి ఆలస్యమవుతున్నా కనీసం పి ఆర్ సి కమిటీ కూడా వేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సకాలంలో పి ఆర్ సి ఇవ్వకపోవడంతో ప్రతి ఉద్యోగి నెల నెల వేళల్లో నష్టపోతున్నా, నష్ట నివారణ చర్యలో భాగంగా మధ్యంతర భృతి కూడా ప్రకటించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే పి ఆర్ సి కమిటీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గత పి ఆర్ సి డిఎ బకాయిలు వేల కోట్లు పేరుకుపోయా యని తక్షణం వాటి చెల్లింపులకు రోడ్ మ్యాప్ ప్రకటించి ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. జీపిఎస్, సిపిఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానాన్ని తీసుకొస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డి ఎస్ సి ఉపాధ్యాయులకు మెమో 57 మేరకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టా లని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికి అనుగుణంగా చెల్లించాల్సిన డిఎ లు నాలుగు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పెండింగ్ లో ఉన్న డి ఎ లను ప్రకటించాలని డిమా ండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు అందాల్సిన పదవీ విరమణ సౌలభ్యాలు నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయని, పదవీ విరమణ చేసిన ఉద్యోగికి పదవీ విరమణ చేసిన మరుసటి రోజే పదవీ విరమణ సౌలభ్యాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ 13 న నిర్వహిస్తున్న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయునీ, ఉ పాధ్యాయులు హాజరై విజ య వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ వి రాజశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడు శివయ్య చారి, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.మల్లిఖార్జున, రాష్ట్ర కౌన్సిలర్లు కె.కృష్ణ మోహన్, నాగభూ షణ,,మండల నాయకులు వై.రవి, నిట్టూరు చంద్రశేఖర రావు,రామ కృష్ణ,శ్రీనివాసులు, మహేష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

## వేధిస్తున్న ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ కు వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిర్యాదు



వేధిస్తున్న ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలన జిల్లా కలెక్టర్ కు వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

తనను అనవసరంగా వేధింపులకు గురి చేస్తున్న ఎంపీడీవో అలివేలమ్మపై చర్యలు తీసుకోవాలని వెల్ఫేర్ అసిస్టెంట్ రామాంజినేయులు బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను పుటూరు మండలం దుద్దిపల్లి స్వర్ణ గ్రామంలో సంక్షేమం మరియు విద్యా సహాయకులు గావిధులు నిర్వస్తిస్తున్నాను. పుట్లూరు మండలం ఎంపీడీవో నన్ను కులం పేరులో మానసికంగా వేధిస్తున్నారన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ఆఫీసులో పనిచేస్తున్న టైపిస్టుతో నాకులం వివరణములు కనుక్కొని నన్ను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నేను పని చేస్తున్న మద్దిపల్లి స్వర్ణ గ్రామ పరిధిలో స్థానిక నాయకులతో వారికి ఇష్టం లేకపోయినప్పటికీ, బలవంతంగా నాకు వ్యతిరేకంగా అర్జీ టైప్ చేయించి వారితో సంతకాలు చేయించి సింగనమల ఎమ్మెల్యేకు ఇవ్వడం జరిగిందన్నారు. నాపై చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడికి అర్జీ పంపడం జరిగిందన్నారు. అప్పుడు అర్జీ చూసిన నేను అర్జీ ఇచ్చిన నాయకులను అడగగా... వారు మాకు నీ మీద ఎలాంటి ఆరోప ణలు లేవని, కేవలం ఎంపీడీవో బలవంతం చేస్తేనే మేము సంతకాలు చేసినాము అని నాకు తెలియజేసి నారన్నా రు. ఈ విషయంపై నీపై ఏమైనా చర్యలు ఉంటే నీ మీద మాకు ఎటువంటి ఆరోపణలు లేవని అర్జీ రాసి ఇచ్చారన్నారు. ఇలా నేను విధుల్లో చేరినప్పటి నుండి ఎంపీడీవో నన్ను మానసికంగా కులం పేరుతో చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. దీనివలన నా ఆరోగ్యం కూడా క్షీణించిందని, అందువలన మాకు ఏమైనా జరిగితే అందుకు కారణం ఎంపీడీవో అని తెలిపారు. కావున ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసే నివేదిక అందజేయాలని జెడ్పీ సీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు.

## పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధం

### - నేడు తలపెట్టిన రైతు, కార్మిక, కర్షక జాతీయ సమ్మెను జయప్రదం చేయండి
### - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున



ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్యం రాక మునుపు నుండి పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమైనదని, ప్రధాని మోడీ తన అనువాయుల కోసం అక్రమంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని గురువారం తలపెట్టిన రైతు, కార్మిక, కర్షక జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున కోరారు. ఈ సందర్భంగా బుధవారం చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు, కర్షకులు రైతాంగ వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేయడంతో సామాన్యులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకురావడం పట్ల దేశవ్యాప్తంగా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. అలాగే భారతదేశ రైతాంగానికి వ్యతిరేకంగా అమెరికా దేశంతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం వల్ల నష్టం జరిగే ప్రమాదం ఎక్కువ ఉందని అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులైన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, పాలు, పాల ఉత్పత్తులు దిగుమతి ఉచితంగా చేసుకోవడం వల్ల భారతదేశంలో ఉన్న రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికే మద్దతు ధర లేక పంటలు సరిగా పండక అప్పుల మీద అప్పులు పెరిగి వ్యవసాయం భారమైనటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రకమైనటువంటి రైతు వ్యతిరేక అమెరికా ఒప్పం దాల వల్ల ఇంకా తీవ్రంగా నష్టపోయే ప్రమా దం ఏర్పడిందన్నారు. ఈ దేశాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నరేంద్రమోడీ ప్రధా నమంత్రి అయినప్పటి నుండి ఈ దేశంలో ఉత్పత్తిలో భాగమైన కార్మికులు రైతులు వ్యవసాయ కూలీల పట్ల తన దాడిని తీవ్రతరం చేశారని దీనికి నిరసనగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగింద న్నారు. ఈ సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవ సాయకూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్ర దం చేయాలని చిరుతల మల్లికార్జున కోరారు.

## నెలవారీ నేర సమీక్షా సమావేశం

### యూ.ఐ కేసుల పెండెన్సీ తగ్గించండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్



నెలవారి నేర సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ



సమీక్ష సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పి ఓ సి ఎస్ ఓ , రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 క్రైమ్ పీసీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ , ఎన్ డి పి ఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్షించిన జిల్లా ఎస్పీ పి జగదీష్. కేసుల ఛేదింపునకు మరియు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మరియు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జ్‌షీట్లు ఏమాత్రం ఆలస్యం లేకుండా ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో జరుగనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రజలు బాగా వినియోగిం చుకునేలా కృషి చేయాలి. రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. హత్య మరియు మహిళల, చిన్నారుల అదృశ్యం కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కేసులకు సంబం రాత్రిపూట గస్తీ పెంచి, డైనమిక్, బీట్స్, ఆస్తి నేరాలు జరిగే ప్రాంతాలపై నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. చర్యలు తీసుకొని ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని రికవరీ శాతాన్ని పెంచాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మైనర్ డ్రైవింగ్ చేసే వారికి వారి తల్లిండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి అవగాహన తేవాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పేకాట, మట్కా, కోడిపందేలు మరియు చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. నిందితులను సత్వరమే అరెస్ట్ చేయడం, దర్యాప్తు సకాలంలో నాణ్యతగా పూర్తి చేయడం, పెండింగులో ఉన్న కేసులను తగ్గించడం, తదితర విధులలో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ .ఈ నేర సమీక్ష సమావేశంలో తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ , ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విని మణిదీప్ , డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవిబాబు, ఏ.శ్రీనివాస్ , మహబూబ్ బాషా, సూర్యనారాయణరెడ్డి మరియు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

## బళ్లారి మహానగర పాలక సంస్థ బడ్జెట్ సాధారణ సమావేశం వాయిదా వేయాలంటూ సభ్యుల డిమాండ్



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

బళ్లారి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:

ఫిబ్రవరి 16న నిర్వహించనున్న బళ్లారి మహానగర పాలక సంస్థ బడ్జెట్ మరియు సాధారణ సమావేశాన్ని వాయిదా వేయాలని మూడవ వార్డు సభ్యుడు, యువ నాయకుడు ఎం. ప్రభంజన్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ మేరకు పాలక సంస్థ 18 మంది సభ్యుల సంతకాలతో కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై సభ్యులతో ముందస్తు సమావేశం నిర్వహించలేదని ఆయన పేర్కొన్నారు. సాధారణ సమావేశ అజెండాలో అనేక ముఖ్య అంశాలు ఉన్నందున, వాటిపై అన్ని సభ్యులతో సమగ్ర చర్చ జరపడం అవసరమని వినతిపత్రంలో తెలిపారు.కాబట్టి బడ్జెట్ మరియు సాధారణ సమావేశాన్ని వాయిదా వేసి, ముందుగా సభ్యుల సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి చర్చ చేపట్టాలని వారు కోరారు.వినతిపత్రంపై ముబీనా బి., బి. త్రివేణి, హెచ్. రాజశేఖర్, ఎం.కే. పద్మరోజా, ఉమాదేవి శివరాజ్, ఎం. రామాంజనేయులు, జబ్బార్ సాబ్, బి. రత్నమ్మ, ఎం. నందీశ్, డి. సుకుం, నియాజ్ అహ్మద్ టి., జి. శిల్పా, ఎన్ఎండి ఆసిఫ్ బాషా, శ్వేత బి., కె. మంజుల, బి. జానకి, మాలన్ బి., శశికళ పి. జగన్నాథ్ తదితరులు సంతకాలు చేశారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదాం..!

### గ్రామాలల్లో పర్యటించిన జడ్పీ సీఈఓ శివశంకర్



సంపద తయారీ కేంద్రాలను పరిశీస్తున్న జడ్పీ సీఈఓ శివశంకర్,మండల అధికారులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

గ్రామాలను పరిశుభ్రంగా ఉం చు కోవాలని, రోడ్డు ప్రక్కన, గ్రా మాల మధ్య పేడ దిబ్బలు వేసి అపరిశుభ్రం చేయకుండా ఉండా లని గ్రామాల ప్రజలను కోరారు. బుధవారం మండల పరి ధిలోని ఆత్మకూరు,పి.సిద్ధరాంపురం, సింగంపల్లి గ్రామాలల్లో ఆకస్మి కంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో పారిశుభ్రత,తాగునీరు సరఫరా పలు సమస్యలపై ఆరాదీశారు.గ్రామలలోని సంపద తయారీ కేంద్రాలను పరిశీలి ంచారు. ఘన ,ద్రవ వ్యర్థ ప్రదార్థాలను సక్రమంగా నిర్వహించాలని అధికారు లను ఆదేశించారు.ప్రజలతో గ్రామాల సమస్యలు,ప్రభుత్వ పథకాల అమలు తీరు, గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేల ప్రగతి గురించి సమీక్షించారు.గ్రామాల్లో ప్రజలు రోడ్డు ప్రక్కన, ఊరు మధ్యలో పేడ దిబ్బలు ,చెత్త చెదారం వంటివి వేసి గ్రామాన్ని అపరిశుభ్రంగా చేయకుండా చూడాలని హితువు పలికారు. ప్రభు త్వం ద్వారా ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్‌కు సరైన సమాచారం ఇచ్చి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి జీడీ్ప సీఈఓ వెంకట సుబ్బయ్య, ఎంపిడిఓ లక్ష్మినర సింహా, డిప్యూటి ఎంపిడిఓ సాధిక్ వలి,పంచాయితీ కార్యదర్శులు మల్లేష్, అశోక్, శిరీష్,సచివాలయ సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్ల తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు



ఉద్యంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉద్యంపై అవగాహన సదస్సు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించబ డింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చిన్న తరహా పరిశ్రమలు,వ్యాపారాలు ఉన్నవా రు తప్పని సరిగా ఉద్యం ఆధార్ చేయించుకోవాలని ఎంపిడిఓ లక్ష్మినరసిం హ,ఎంఎస్ఎంఈ రాష్ట్ర డైరెక్టర్ వెంకట నారాయణ సూచించారు.నిరుద్యోగ యువత సెల్ఫ్ ఎంప్లామెంట్ వైపు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంపై ఔత్సా హిక పారిశ్రామిక వేత్తలు,వ్యా పారస్తులకు అవగాహన కల్పించారు.అనంతరం ఉద్యం పోర్టలలో నమోద ప్రక్రియను వివరించి,ప్రత్యక్షంగా ఆన్‌లైన్ నమోదు చేయించబడింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కుళ్లాయప్ప, అధికారులు,యువత,తదితరులు

## టవర్ క్లాక్ వద్ద సురక్ష వాహనం ద్వారా ట్రాఫిక్ , రోడ్డు సేఫ్టీలపై అవగాహన




సురక్ష వాహనం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని టవ ర్ క్లాక్ సమీపంలో బుధవారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సురక్ష వాహనం ద్వా రా ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సురక్ష వాహనంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ట్రాఫిక్ రూల్స్‌కు సంబంధించిన అవగాహన వీడియోలను ప్రదర్శించారు. హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, అతివేగం దుష్పరిణామాలు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలను వివరంగా చూపించారు. వీడియోల అనంతరం ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు ముఖ్య సూచనలు చేస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానికులు, వాహనదారులు స్పందించి ట్రాఫిక్ నియమాలపై అవగాహన పొందారు.

## ఫిబ్రవరి 14న శ్రేష్ఠ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవానికి డా. గురురాజ్ కర్జగి.



సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య నాయుడు.

బళ్లారి ఫిబ్రవరి11 ప్రభాతవార్త:

శ్రేష్ఠ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త, చింతకుడు డా. గురురాజ్ కర్జగి ఫిబ్రవరి 14న హాజరుకానున్నారని మాతృభూమి ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బ్రహ్మయ్య నాయుడు తెలిపా రు.నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ, పాఠశాలలో 360 డిగ్రీల సమగ్ర విలువా ధారిత విద్యా విధానం అమలు లో ఉందన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం ఆధునిక సౌకర్యాలతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.

**CHANGE OF SURNAME**

I, GANDALA HEMANTH KUMAR (Old Surname) S/o GANDALA SIVALINGAM R/o Flat No.409, HK Heights, Azad Nagar, Kalyanadurgam Bypass Road, Anantapur VTC, Ananthapuramu (D) -515004, AP, I Have changed my Surname as GANDLA HEMANTH KUMAR, Here after my Surname & Name known as **GANDLA HEMANTH KUMAR** (NEW Surname) S/o **GANDLA SIVALINGAM.**

04ATP11_04ATP11.qxd 11-02-2026 PM 11:22 Page 1



## వైభవంగా కొత్తూరులో శ్రీశ్రీశ్రీ చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

### ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రార్థనలు - కరువు నేల కళ్యాణదుర్గానికి కరుణ కటాక్షాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకోలు






కొత్తూరు గ్రామములో శ్రీశ్రీశ్రీ చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవములో ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్న దృశ్యాలు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామం ఆధ్యాత్మిక కాంతులతో మునిగిపోయింది. నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీశ్రీశ్రీ చాట్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కన్నుల పండుగగా, భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేదపండితుల ఘనమైన మంత్రోచ్చారణల నడుమ కుంభాభిషేకం, ధ్వజారోహణ, కళశ ప్రతిష్ఠ వంటి శాస్త్రోక్త కార్యక్రమాలు అత్యంత వైభవంగా సాగాయి. ఈ మహోత్సవానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన అతిథులను వేదపండితులు పూర్ణకుంభంతో, మంగళ వాద్యాల మధ్య శాస్త్రోక్తంగా ఆహ్వానించగా గ్రామ ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం యాగశాలలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ, "కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, కరువు కాటుకలు దూరమై సమృద్ధిగా వర్షాలు కురవాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించాను" అని తెలిపారు. కరువు ప్రాంతంగా పేరొందిన కళ్యాణదుర్గం పచ్చని పంటలతో కళకళలాడాలని, రైతులకు నీటి సౌలభ్యం కలగాలని దేవి ఆశీర్వదించాలని కోరినట్లు చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాకుండా, ప్రజల ఐక్యతకు ఈ వేడుక వేదికగా నిలిచింది. గ్రామ పెద్దలు మోరేపల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో అతిథులను శాలువాలతో సన్మానించి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి సహపంక్తి విందులో పాల్గొనడం సామాజిక సౌహార్దానికి నిదర్శనంగా నిలిచింది. ఆలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని, ఆధ్యాత్మిక శక్తి ప్రజల్లో ధైర్యం, నైతిక విలువలు పెంపొందిస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. కొత్తూరు గ్రామం భక్తి పరవశంలో మునిగిపోయిన ఈ మహోత్సవం రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల సమన్వయానికి నిదర్శనంగా నిలిచింది.

## ఆట ఆగలే..అధికారులు మారలే..!

యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః

మండల వ్యాప్తంగా 'చౌక బియ్యం..అక్రమ బేరం' అనే ఆట ఆగినట్టే ఆగి మరింత ఊపందుకుంది. పెద్ద ఎత్తున చౌకదుకాణాల ద్వారా, వినియోగదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని మండలంలో ఒక చోట నిల్వ ఉంచకుండా చిన్న చిన్న ఆటోల్లో హద్దులు దాటిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. యాడికిలో చౌక బియ్యం దందాపై పెద్ద ఎత్తున దుమారం రేగడం, ఫలితంగా ఓ అధికారి కనుమరుగవడం, మరో అధికారి రోజులు లెక్కపెడుతుండటం చూసి చౌక బియ్యం బేరం తగ్గుముఖం పట్టిందిలే అని జనం భావించారు.

కానీ మరో చోటా వ్యాపారి ఈ ఆటకు మళ్లీ తెరతీయడం, నెల నెలా ఉధృతి పెంచుతూ యాడికిలో చౌక బియ్యం క్రయ విక్రయాలకు చిరునామాగా మారడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ అక్రమ దందాను నిలువరించాల్సిన సంబంధిత కింది స్థాయి సిబ్బంది చేతులు తడిపి..మండల స్థాయి అధికారుల దృష్టికి పోకుండా పరిస్థితిని చక్కపెట్టుకుంటున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు డీలర్లు తమ దుకాణం వద్దకే ఆటోలను రప్పించుకొని తప్పుడు తూకంతో దాచుకున్న చౌక బియ్యాన్ని కూడా గుట్టుగా ఎత్తి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. చౌక బియ్యం పంపిణీ చేసే మొదటి 10 రోజుల్లో ప్రతి రోజూ కనీసం 15 ఆటోల్లో 20 టన్ను లకు పైగా..అంటే ప్రతి నెలా 200 టన్నులకు పైగా చౌక బియ్యం యాడికి మండలం నుంచి హద్దులు దాటి పోతోందని తెలుస్తోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా చౌక బియ్యం అక్రమ రవాణాపై డేగ కన్ను వేసి కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.



యాడికి-పీ.ఎం.పల్లి-చందన మీదుగా కర్నూలు జిల్లాకు బియ్యం పరుగులు

## నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు... ఉపాధ్యాయుడా... మజాకా..



ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక ఖాళీగా ఉన్న విద్యార్థులు



ఉపాధ్యాయుడు లేక ఖాళీగా ఉన్న కుర్చీ.



మరో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు తాళాలు వేసిన దృశ్యం

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సక్రమమైన మార్గంలో పెట్టి క్రమశిక్షణ నేర్పాల్సిన గురువే...క్రమశిక్షణను గాలికి వదిలిపెట్టి, విద్యార్థులను పక్కనే అంగన్వాడి పాఠశాల నిర్వహిస్తున్న ఓ అంగన్వాడి టీచర్ కు అప్పచెప్పిన సంఘటన ధర్మవరం మండల పరిధిలోని ఓ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఇక్కడ విధులు నిర్వహించాల్సిన ఉపాధ్యాయుడు బుధవారం పాఠశాలకు హాజరయ్యారు. దినచర్య పుస్తకములో ఉపాధ్యాయుడు హాజరు వేసి, అనంతరం విద్యార్థులకు హాజరు వేసి విద్యార్థులకు గాలికి వదిలేసి ధర్మవరం పట్టణానికి వెళ్లినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఈ ప్రాథమిక పాఠశాలలో 10 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.

ఈ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు పాఠశాలకు వచ్చి అటెండెన్స్ రిజిస్టర్లో సంతకాలు చేసి అనంతరం పక్కనే ఉన్న అంగనవాడి టీచర్ కు ఈ ప్రాథమిక పాఠశాల లోని పిల్లలను కూడా పర్యవేక్షించమని చెప్పి వెళ్లారు. మరి తన సొంత పనుల నిమిత్తం వెళ్లినట్లుగా తెలిసింది. అయితే సదరు ఉపాధ్యాయుడు ఉదయం పిల్లలకు టాటా చెప్పి వెళ్లిన అనంతరం కనీసం మధ్యాహ్నం భోజన సమయానికి కూడా రాలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు విద్యాబోధనలు చేయించాల్సిన ఉపాధ్యాయులే ఇలా బరితెగించి తమ సొంత పనులకు వెళ్లిపోవడం పట్ల చర్చనీయాంశమైంది. అదేవిధంగా మండల పరిధిలోని మరో గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వీరి కోసం ఓ ఉపాధ్యాయురాలను నియామకం చేశారు. ప్రస్తుతం ఎంఈఓ ఆదేశాల మేరకు ఆ ఉపాధ్యాయురాలు 20 రోజులు సెలవు పై వెళ్ళింది. మండల విద్యాశాఖ అధికారులు చొరవ చూపుకుపోవడంతో ఆ ప్రాథమిక పాఠశాలకు తాళాలు వేశారు. విద్యార్థుల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయంపై ఎంఈఓ రాజేశ్వరి దేవిని వివరణ కోరగా.... మరో గ్రామంలోని పాఠశాలకు ఉపాధ్యాయుని నియామకం చేస్తామని తెలిపారు. సదరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అంగనవాడి టీచర్ కు పిల్లలను అప్పగించి ఎందుకు ధర్మవరం వెళ్ళాడో..సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె వివరణ ఇచ్చారు...

## శ్రీశైల క్షేత్రంలో శివ మాలదారులపై లాఠీచార్జ్ దారుణం..!

### -కూటమి ప్రభుత్వానికి దేవుడన్నా, భక్తులు, వారి మనోభావాలన్నా లెక్కలేదు -ప్రధాన ఆలయాల నిర్వహణ, భక్తులకు సౌకర్యాల కల్పనలో ఘోరంగా విఫలం -రాజకీయంగా లబ్ధిపొందాలని పవిత్రమైన తిరుమల లడ్డూను వాడుకొంటున్నారు - జగన్, ఇతర నేతలు, అధికారులను ఎలాగైనా దోషులుగా నిలబెట్టాలని కుట్ర -విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీశైలంలో రెండు రోజుల క్రితం శివమాలదారులపై పోలీసుల లాఠీచార్జీ దారుణమని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వానికి దేవుడన్నా, భక్తులన్నా, వారి మనోభావాలన్నా లెక్కేలేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వ రరెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం ఆలయ చరిత్రలో ఇదివరకు ఎప్పుడూ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని శివమాలదారులు ఎక్కడెక్కడి నుంచో వచ్చి స్వామివారికి ఇరుముడులు సమర్పించి వెళ్లేవారని అయితే ఇప్పుడు శివ శివ అనాల్సిన భక్తుల నోట డౌన్ డౌన్ అనిపించారని మండిపడ్డారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం, సరైన ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ఘటన చోటు చేసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీశైలంలో తొక్కిసలాట, గతంలో తిరుమలలో తొక్కిసలాట భక్తుల మృతి, సింహాచనంలో ఇదే తరహా ఘటన 9 మంది భక్తుల మృతి, కాశీబుగ్గలో ఇలాంటి ఘటనలే జరిగాయన్నారు. వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించడంలేదన్నారు. హిందూ ధర్మం, దైవద్రోహం, హిందూవులపై దాడి అని నిత్యం సీయం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రత్యర్థులపై ఆరోపణలు చేస్తుంటారని ఇప్పుడు భక్తుల మనోభావాలు కాపాడి వారికి భద్రత కల్పించడంలో ఎందుకు దృష్టి పెట్టడంలేదని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారి లడ్డూను అడ్డు పెట్టుకొని జగన్‌ను రాజకీయంగా దెబ్బతీసి లబ్ధిపొందాలని కూటమి ప్రభుత్వ పెద్దలు కుట్ర చేస్తున్నారని వాపోయారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ తన చార్జ్‌షీట్‌లో లడ్డూ తయారీకు వినియోగించిన నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టం చేసినా ఇప్పుడు ఏకసభ్య కమీషన్‌వేసి జరుగని దాన్ని జరిగినట్లు నిరూపించే యత్నం చేస్తుండటాన్ని భక్తులు నిశితంగా గమనిస్తున్నారన్నారు. సిట్ చార్జ్‌షీట్ దాఖలు చేయగానే జీర్ణించుకోలేకపోయిన రాష్ట్ర కేబినెట్ మొత్తం ప్రెస్‌మీట్ పెట్టి అక్కసును వెల్లగక్కిందన్నారు. సీఎం చంద్రబాబు ఒక అడుగు ముందుకేసి లడ్డూ తయారీలో బాత్‌రూమ్‌లు కడితే ఫినాయిల్, రసాయనాలు వినియోగించారని భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. చివరికి ఇదేమని ప్రశ్నించిన, ప్రభుత్వ తీరును తప్పుబట్టిన జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులకు దిగుతున్నారన్నారు. జగన్‌ను రాజకీయంగా అప్రతిష్టపాలు చేసి లబ్ధిపొందాలని పథకం ప్రకారం కుట్ర చేస్తున్నారని ప్రజలందరికీ స్పష్టమైందనా న్నారు.

**దాడులు చేసిన వారిని విడిచిపెట్టి బాధితులపైనే కేసులు :** రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని తెలుగుదేశం పార్టీ శ్రేణులు వైఎస్సార్సీపీ నేతలను టార్గెట్ చేసుకొని ప్రత్యక్ష దాడులు చేసి ఆస్తులను ధ్వంసం చేస్తుంటే వారిపై కేసులు పెట్టకుండా బాధితులపైనే పోలీసులు కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వాపోయారు. మొన్న మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇళ్లపై దాడులు జరుగడం చూస్తే రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తోందన్నారు. ఈ ఘటనలపై సీఎం, డి.సీఎం కనీసం విచారం కూడా వ్యక్తం చేయలేదన్నారు. అరాచక శక్తులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి మాజీ మంత్రులపై పదుల కొద్ది కేసులుపెట్టి జైలుకు పంపారన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఎప్పుడు మీడియా ముందుకు వచ్చినా అబద్దాలను అతికినట్లు చెప్పి నమి్మంచే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, నాయకులు సి.పి.వీరన్న, ఎం.అశోక్‌కుమార్, జి.ఎర్రిస్వామిరెడ్డి, మూలగిరిపల్లి ఓబన్న, సోమశేఖర్‌రెడ్డి, మల్లెల జగదీష్, ఎం.బసవరాజు, డిష్ సురేష్, పచ్చి రవి, చిన్న భీమ, వడ్డే ఆంజినేయులు, గందోడి మారేష్, మహానంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులు, డైరెక్టర్లను కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మాపర్వీన్

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పాటు మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎండి ఫారుక్, మైనార్టీ వెల్ఫేర్ శాఖ అధికారి శ్రీధర్ చిట్టూరితో పాటు సహచర డైరెక్టర్లను తాడిపత్రి పట్టణానికి చెందిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మా పర్వీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వారికి ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందించాలని, వచ్చే రంజాన్ నెలలో ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని డైరెక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాసన్‌బాషా, హజ్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



మంత్రులు, డైరెక్టర్లను కలిసిన రేష్మాపర్వీన్

## నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి

### వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

అనంతపురం, ఫిబ్రవరి 11, (ప్రభాత వార్త బ్యూరో)

వైసీపీ నాయకులకు నిజాయతీ ఉంటే సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో ఆమె సహసర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం తర్వాతా ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశంలో సహచర సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అంతకముందు అసెంబ్లీ లాబీలో మంత్రి నారా లోకేష్ గారితో మహిళా ఎమ్మెల్యేలు కలిసి పలు అంశాలపై చర్చించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీలో ఎలా వ్యవహరించాలన్న దానిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సూచనలు చేశారన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం సరైంది కాద న్నారు. తిరుమల లడ్డూ సహా ఏ అంశమైనా సరే వారిలో నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాల న్నారు. ప్రజా సమస్యలపై చర్చించే అంశంలో ఈ ప్రభుత్వం ఎప్పటికీ ముందుంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



సహచర ఎమ్మెల్యే లతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

## కొత్తూరులో రూ.31.20 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం

### అసెంబ్లీ సమావేశాల మధ్యే హాజరైన ఎమ్మెల్యే అమిలినేని - గ్రామాభివృద్ధికి కట్టుబాటు పునరుద్ఘాటన



సీసీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



సిమెంట్ రోడ్డు నాణ్యతను అధికారులతో కలిసి పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో అభివృద్ధి పనులకు వేగం పెరుగుతోంది. రూ.31.20 లక్షల వ్యయంతో నిర్మించిన ఎనుములదొడ్డి రోడ్డు నుంచి వన్నూరుస్వామి గుడి వరకు సీసీ రహదారిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు బుధవారం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. కొత్తూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్‌లకు గ్రామస్థులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించి నాణ్యతపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ మోరేపల్లి గ్రామంలో చాట్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, కొత్తూరులో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం కోసం అసెంబ్లీ సమావేశాల మధ్య ప్రత్యేక అనుమతి తీసుకుని వచ్చాం. ప్రజల అభివృద్ధి కార్యక్రమాలే మా ప్రథమ కర్తవ్యం" అని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సీసీ రహదారులు, ప్రధాన గ్రామాల మధ్య తారు రోడ్లు నిర్మించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. టిడిపి సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పటికీ గ్రామ కార్యక్రమాలకు హాజరవడం ఎమ్మెల్యేకు ప్రజలపై ఉన్న బాధ్యతను చూపిస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను సమన్వయం చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్న నిజమైన ప్రజానాయకుడు కళ్యాణదుర్గం నియోజకవర్గానికి ప్రతినిధిగా ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. కొత్తూరు గ్రామంలో చాట్లమ్మ దేవి ప్రతిష్ఠ మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపగా, సీసీ రోడ్డు ప్రారంభం గ్రామాభివృద్ధికి కొత్త దిశను సూచించింది. భక్తి-భావం, అభివృద్ధి-దృక్పథం కలిసిన ఈ రోజు గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలు నింపింది.

## లక్ష్మిదేవి అమ్మ సేవలు చిరస్మరణీయం

### ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ నివాళి




శ్రీమతి లక్ష్మిదేవికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం/హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

మాజీ మంత్రి, మాజీ సిడబ్ల్యుసి సభ్యురాలు కీర్తిశేషులు శ్రీమతి లక్ష్మీదేవమ్మ గారి 15వ వర్ధంతి కార్యక్రమాలు కళ్యాణదుర్గం మరియు హైదరాబాద్ నగరాలలో ఘనంగా నిర్వహించారు. రాజకీయ, సామాజిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన ఆమె జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమాలు భావోద్వేగవాతావరణంలో సాగాయి. కళ్యాణదుర్గం అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న లక్ష్మీదేవి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరయ్య చౌదరి, కిషోర్ కుమార్, సీనియర్ జర్నలిస్టు లింగప్ర సాద్, విజయ్ కుమార్, నాగరాజు దాదా కలందర్ తదితరులు పాల్గొన్నారు. ఆమె ప్రజాసేవా పట్ల ఉన్న అంకితభావాన్ని స్మరించుకుంటూ నాయకులు ఆమె ఆశయాలను కొనసాగించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.

అదేవిధంగా హైదరాబాద్‌లో బషీర్బాగ్ లిబర్టీ ప్లాజాలోని ఐపీసీ క్యాంప్ కార్యాలయంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ మాట్లాడు తూ, "మంత్రిగా, సిడబ్ల్యుసి సభ్యురాలిగా లక్ష్మీదేవమ్మ చేసిన సేవలు చిరస్మ రణీయాలు. ఆమె గృహిణిగా, మహిళా నాయకురాలిగా, ప్రజా ప్రతి నిధిగా ఆదర్శప్రాయమైన జీవితం గడిపారు. ఆమె స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకం" అని పేర్కొన్నారు. అలాగే స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల విశ్వాసాన్ని పొందిన సమర్థ నాయకు రాలిగా లక్ష్మీదేవమ్మ గుర్తింపు పొందారని తెలిపారు. మహిళా సాధికారత, సామాజిక న్యాయం, పేదల అభ్యున్నతి కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ నేషనల్ ఆర్గనైజర్ చిత్ర, ఫౌండర్ మెంబర్ రాజు, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ వాసుదేవ రావు, మహిళా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పద్మిని, నేషనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి, మాతృదేవోభవ సత్సంగ్ రెండు రాష్ట్రాల కార్యదర్శి విజయ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. సామాజిక సేవా స్ఫూర్తి, రాజకీయ నిబద్ధత, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన లక్ష్మీదేవమ్మ గారి సేవల ను స్మరించుకుంటూ నాయకులు ఆమె ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

## కమిషనర్‌కు ఘన స్వాగతం పలికిన అధికారులు






కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపుతున్న డిప్యూటి కమిషనర్, కార్యదర్శి, మేనేజర్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సిబ్బంది తదితరులు

అనంతపురం ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఎం.జస్వంతరావు బుధవారం బాధ్యతలు స్వీకరించగా కార్యాలయంలోని ఆయా విభాగాధిపతులు, సిబ్బంది పుష్ప గుచ్ఛాలు అంద జేసి ఘనంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా విభాగాల నుంచి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందజేసి నగర అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో డిప్యూటి కమిషనర్ అంజ య్య, కార్యదర్శి సునీత, మేనేజర్ ఖయూమ్, సూపిరింటెండెంట్ ఇంజనీరు రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్, చంద్రశేఖర్‌తో పాటు రెవెన్యూ అధికారులు లక్ష్మిదేవి, సుజాతలతో పాటు ఆయా విభాగపు సూపరింటెండెంట్‌లతో పాటు సిబ్బంది వున్నారు.

## రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు సహకారం అందిస్తాం - జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రైలు ద్వారా అరటి ఎగుమతిని చేపట్టేందుకు తగిన సహకారం అందిస్తామని, ఎగుమతిదారులు అరటి ఎగుమతి వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు 10 వేల రూపాయల ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఇందుకోసం కోటి రూపాయలు ఇన్సెంటివ్లను ప్రభుత్వం అందజేయనుందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాడిపత్రి నుంచి రైలు ద్వారా అరటిపండ్ల ఎగుమతి చేపట్టేందుకు, అవసరమైన సహకారం అందించేందుకు ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇటీవల జరిగిన మంత్రులు, కార్యదర్శుల కాన్ఫరెన్స్ లో అరటి ఎగుమతులు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇన్సెంటివ్ విషయమై హార్టికల్చర్ ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. అరటి రైలు ఒకసారి విజయవంతం అయితే దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనం ఉంటుందని, ఎగుమతి దారులు రైలు ద్వారా అరటి పండ్ల ఎగుమతిని వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. అరటి నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అన్ని గ్రామాల్లోనూ ఉద్యాన శాఖ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ డిడి ఉమాదేవి, అరటి ఎగుమతిదారులు, వాటాదారులు పాల్గొన్నారు.

## .రెడ్డి సంఘం అభ్యున్నతికి అండగా నిలిచిన పల్లె చంద్రశేఖర్‌రెడ్డి

### - కళ్యాణ మండపం నిరామ్రణానికి రూ.లక్ష చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కళ్యాణ మండపానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా.పల్లె చంద్రశేఖర్‌రెడ్డి రూ.లక్ష రూపాయలు చెక్కును అందించారు. జిల్లా కేంద్రంలో రెడ్డి కులస్తుల సౌకర్యార్థమై నిర్మిస్తున్న రెడ్డి కళ్యాణ మండపానికి గతంలో సైతం రూ.లక్షను అందించారు. మరోమారు మంగళవారం లక్ష రూపాయల చెక్కును సంఘం ప్రతినిధికి అందజేశారు. సమాజ సేవా, సమాజ అభివృద్ధి పట్ల పల్లె చంద్రశేఖర్‌రెడ్డికి ఉన్న నిబద్ధతకు ఉదారంగా సాయం అందించడమే నిదర్శనమని రెడ్డి కళ్యాణ మండప నిర్వాహకులు కొనియాడారు. దాతల సహకారంతో వేగవంతంగా కళ్యాణ మండపం నిర్మాణం చేపడుతున్నట్లు రెడ్డి కళ్యాణ మండపం నిర్మాణ ప్రతినిధి నీరుగంటి మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు.



తరిమల కోనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి విచ్చేసిన పలువురు నేతలు